

అక్షర ఇంటర్నేషనల్ స్కూల్ వేడుకలో పాల్గొన్న విద్యార్థులు


కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద వేడుకలో పాల్గొన్న సర్వే సత్యనారాయణ, బండి రమేష్, శేరి సతీష్ రెడ్డి తదితరులు



సందడిగా సెమీ క్రిస్మస్

వివిధ పాఠశాలలు, కాలనీల్లో సెమీ క్రిస్మస్ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. విద్యార్థులు శాంతా క్లాజ్ తాత మాస్కులు, దుస్తులు ధరించి సందడి చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆయా డివిజన్‌ల కార్పొరేటర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. -జోన్‌బృందం


పంచశీల పాఠశాల విద్యార్థులు



వేడుకలో పాల్గొన్న కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు


ఆరెకపూడి గాంధీ

కూకట్‌పల్లి/ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గ క్రైస్తవులకు ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, ఆరెకపూడి గాంధీ మంగళవారం క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతి, నీతి, ప్రేమ, దయ, కరుణలతో ప్రపంచానికి కొత్తమార్గం నిర్దేశించిన క్రీస్తు స్ఫూర్తితో ముందుకెళ్లాలన్నారు. శాంతియుతంగా కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జరుపుకోవాలన్నారు. చర్చిల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.


మాధవరం కృష్ణారావు


గాయత్రినగర్‌లోని జెన్‌నెక్ట్స్ పాఠశాలలో ..

సమస్యను పరిష్కరిస్తా



మోతీనగర్: గాయత్రినగర్ ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను దశల వారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని కూకట్‌పల్లి జలమండలి జనరల్ మేనేజర్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం అల్లాపూర్ డివిజన్ గాయత్రినగర్ సంక్షేమ సంఘం కార్యాలయంలో మంచినీటి సమస్యపై స్థానికులతో సమావేశం నిర్వహించారు. మంచినీటి సరఫరాలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాలనీ వాసులు వివరించారు. కార్యక్రమంలో డీజీఎం శిరీష, గాయత్రినగర్ సెక్షార్ మేనేజర్ అన్విత్ కుమార్, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పెసరి సంజీవరెడ్డి, టి. సంజీవ్, మాజీ అధ్యక్షులు పి. శ్రీనివాసరావు, కోశాధికారి వెంకట్‌రమణ తదితరులు పాల్గొన్నారు.

స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనుల పరిశీలన

బాలానగర్: బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక్‌నగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులను ఇంజనీరింగ్ విభాగం డీఈ నిఖిల్ రెడ్డితో కలిసి కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈ సునీల్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, కాంట్రాక్టర్ శివారెడ్డి, నాయకులు ఎర్రం చంద్రశేఖర్‌గుప్తా, నర్రా దేవేందర్ రెడ్డి, మహ్మద్ సోఫీ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తే సహించబోం

కూకట్‌పల్లి: అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తే ఊరుకోబోమని, హౌసింగ్ బోర్డు అధికారుల తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కేపీహెచ్‌బీకాలనీ రమ్యాగ్రౌండ్ వద్ద గత ప్రభుత్వంలో హౌసింగ్ బోర్డు భూముల్లో ప్రజాప్రయోజనార్థం 10 శాతం స్థలాన్ని దేవాలయాలు, విద్యా సంస్థలు, పార్కు ఏర్పాటుకు కేటాయించారని తెలిపారు. అందులో భాగంగానే ప్రభుత్వ పాఠశాల పనులు జరుగుతుంటే హౌసింగ్ బోర్డు అధికారులు ఆ స్థలంలో పాఠశాల నిర్మాణం చేపట్టవద్దని బోర్డులు ఎలా పెడతారని ప్రశ్నించారు. మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి జరిగిన సమావేశంలో మాట్లాడారు.

పనుల పరిశీలన

బాలాజీనగర్ రెయిన్‌బో విస్టాస్ వద్ద ఎస్‌టీపీ పనులను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. రెండు సంవత్సరాలుగా నిర్మిస్తున్న ఎస్‌టీపీ పనులు అధికారుల జాప్యం వల్ల ఆలస్యంగా జరుగుతున్నాయని, అధికారులు సమన్వయం చేసుకొని పనులు సత్వరం పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్, ప్రభాకర్ పాల్గొన్నారు.

డబ్బాల తొలగింపు సరికాదు

ఎన్నో సంవత్సరాలుగా ఫుట్ పాత్‌లపై పేదలు ఏర్పాటు చేసుకున్న డబ్బాలను తొలగించడం దుర్మార్గమని ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్ నుంచి 5వ ఫేజ్ వరకు ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు డబ్బాలను తొలగించడంపై ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడారు. రోడ్డుపై వ్యాపారం చేసుకుని బతికే నిరుపేదల జోలికి వస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, సాయిబాబా చౌదరి పాల్గొన్నారు.

ఘనంగా పెరియార్ వర్ధంతి



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి తెలంగాణ ప్రోగ్రెసివ్ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇ.వి.రామస్వామి పెరియార్ వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మట్టే ప్రసన్న కుమార్ మాట్లాడుతూ.. అప్పటి మనువాద ఆధిపత్య భావజాలంతో 19వ శతాబ్దంలో కిందిస్థాయి కులాలపై అణిచివేతలు, అసమానతలు అన్నీ, ఇన్నీ కావన్నారు. ఇటువంటి సంఘటనలు చూసి చలించిన పెరియార్ అణిచివేతకు గురవుతున్న ప్రజలను చేరదీసి చైతన్యం చేశారన్నారు. ఆయన స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.

వసతుల కల్పనకు పెద్దపీట

ఆల్విన్‌కాలనీ: మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. ఆల్విన్‌కాలనీ ఫేజ్ 1, 2 కాలనీల్లో రూ.42 లక్షల వ్యయంతో చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్‌తో కలిసి మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు.



బడ్స్ అండ్ బ్లూమ్స్ 19వ వార్షికోత్సవం

మోతీనగర్: మూసాపేట డివిజన్ బాలాజీ స్వర్ణపురి కాలనీలో బడ్స్ అండ్ బ్లూమ్స్ 19వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల చైర్మన్ జి. సుధాకర్ బాబు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివే విధంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డ్‌లు, ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జి. శశిభూషణ్, ప్రిన్సిపాల్ శాంతిప్రియ, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గ్లోబల్ అలుమ్నీ మీట్ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కేపీహెచ్‌బీకాలనీ: జేఎన్టీయూహెచ్ ఆధ్వర్యంలో 2025, ఫిబ్రవరి 8, 9 తేదీల్లో గ్లోబల్ అలుమ్నీ మీట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఇన్‌చార్జి వీసీ బాలకృష్ణారెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటేశ్వరరావు మంగళవారం యూనివర్సిటీ ప్రాంగణంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థులు జేఎన్టీయూహెచ్‌లో ఒకచోట చేరి తమ అనుభవాలను పంచుకునేందుకు గ్లోబల్ అలుమ్నీ మీట్ వేదికగా నిలవనున్నదని వారు తెలిపారు. అలుమ్నీ రిజిస్ట్రేషన్లు 5,000 నుంచి 18,000కి పెరిగాయన్నారు.

మహా పడిపూజకు ఆహ్వానం



ఆల్విన్‌కాలనీ: అయ్యప్పస్వామి మహా పడిపూజ మహోత్సవం ఈ నెల 31వ తేదీన కూకట్‌పల్లి వివేకానందనగర్ అయ్యప్పస్వామి ఆలయంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. మంగళవారం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసి ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురు స్వామి పాల్గొన్నారు.